క్లుప్తంగా

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎస్‌ఐ మల్లయ్య

రామన్నపేట : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ పి.మల్లయ్య అన్నారు. శుక్రవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. సన్మార్గంలో ఎదిగి తల్లితండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ సురేందర్, సిబ్బంది శ్రీకాంత్, అశ్విని, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీధర్‌బాబు

చౌటుప్పల్ : పట్టణంలోని 11వార్డు పరిధిలోని పలు కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు శుక్రవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు చౌటుప్పల్ పట్టణాన్ని రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నేతాజీ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కమిటీ సభ్యులతో యువజన సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో నేతాజీ యువజన సంఘం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గునిగంటి రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా డబ్బీకార్ సాహేశ్, వేముల పాండు, కుడికాల రాంనర్సింహ, ప్రధానకార్యదర్శిగా శెట్టి శ్రీనివాస్, సహాయకార్యదర్శులుగా చెరుకు ఆనంద్, వంగూరి పాండు, ముప్పిడి శ్రీనివాస్, గునిగంటి వెంకటేశ్, చెరుకు నవీన్, సాంస్కృతిక కార్యదర్శిగా కీర్తి సంజీవ, సహాయకార్యదర్శులుగా తన్నీరు ధీరజ్, కుడికాల శ్రీను, పండగ సోను, క్రీడల కార్యదర్శిగా శెట్టి నాగరాజు, మస్నం ప్రసాద్, కొండ భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా కీర్తి శేఖర్, సబ్బుగాని శంకర్, గంగదారి విజయ్, వంగూరి శ్రవన్, శెట్టి మణిశంకర్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు గునిగంటి రమేశ్‌గౌడ్‌కు పూలమాలలు వేసి, శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బొడిగె లింగంగౌడ్, బోడ సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీఎంజేఎఫ్ మండల కమిటీ..

అడ్డగూడూరు : తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం సంఘం మండల కమిటీని శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కడియం నాగయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పనుమటి సైదులు, ప్రధాన కార్యదర్శిగా బాలెంల పరుశురాములు, ఉపాధ్యక్షుడిగా కడియం రవివర్మ, కోశాధికారిగా బాలెంల త్రివేణి, దుర్గయ్య, ప్రచార కార్యదర్శిగా వెంకటేష్, కార్యదర్శిగా మందుల నర్సింహ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పరమేష్, విద్యాసాగర్ సుధాకర్, సంజీవ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

వలిగొండ : మండల కేంద్రంలో స్నేహ ఆటో యూనియన్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొలుసుల పెంటయ్యను గౌరవ అధ్యక్షులుగా ఎగ్గ మల్లేశం, బండారి కృష్ణ, బంతిని బాల్ రాజు లను, ప్రధాన కార్యదర్శిగా నందూరి నర్సింహ, కార్యవర్గ సభ్యులుగా నందూరి లింగస్వామి, పాలేరుల నరేష్, పాలేర్ల మహేష్, గొలుసుల మల్లేష్ ,బండారి కృష్ణ, లక్ష్మి, బొంగు వెంకటేష్ ,పరమేష్, రమేష్ ను ఎన్నుకున్నారు.

మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డిని కలిసిన రేషన్ డీలర్లు

భువనగిరి : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగుల రాజయ్య హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ నెల 27న హైదరాబాద్‌లో జరగనున్న రేషన్ డీలర్ల రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీఎన్జీవోస్ నాయకులు బాలేశ్వర్, రేషన్ డీలర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న కుక్కలు, కోతులు

- ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటే జంకుతున్న జనం
- సమస్యను పరిష్కరించాలని ప్రజల వేడుకోలు

మోటకొండూర్ : మండలంలో కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ వీధిలో చూసినా పదుల సంఖ్యలో కుక్కలు.. వందల సంఖ్యలో కోతులు సంచరిస్తుడడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఏదైనా పనిమీద బయటకు వెళ్లి రావాలంటే ఆచితూచి ముందుకు అడుగేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కోతులు, కుక్కల బారిన పడకుండా జాగ్రత్త పడాల్సి వస్తుంది. ఒక్కోసారి కోతులు పిల్లలపై దాడులు చేసి బ్యాగ్‌లు, టిఫిన్ బాక్స్‌లను లాక్కెళ్తున్నాయి. తలుపులు తీసి ఉన్నాయంటే చాలు కోతులు ఇళ్లలో దూరి సామగ్రి చిందరవందర చేసి చేతికందినవి తీసుకుని పరారవుతున్నాయి. వస్తువులు, ఆహార పదార్థాలను ధ్వంసం చేస్తున్నాయి. రోడ్డుపై చేతిలో సంచి, కవర్‌తో కనిపించినవారి మీదపడి గాయపర్చి ఎత్తుకెళ్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.


మోటకొండూరులో ఓ వీధిలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

గ్రామ సింహాల స్వైర్యవిహారం

మండలంలో గ్రామ సింహాలు స్వైర్యవిహారం చేస్తున్నాయి. మనుషులను చూస్తే దూరంగా పారిపోయే పరిస్థితి పోయి మనుషుల పైకి, వాహనాలపైకి అవి ఎగబడుతున్నాయి. వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు రాత్రుల్లో ఇళ్లకు చేరుకోవాలంటే కుక్కల బెడద కారణంగా కష్టాలు తప్పడం లేదు. రాత్రి వేళ్లలో వాహనదారుల వెంట పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్లే వారి వెంట పడి గాయ పరుస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గొర్రెలు, మేకల మందలపై దాడి చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులు, కుక్కల దాడిలో గాయపడి ప్రభుత్వాస్పత్రులకు చికిత్స కోసం వస్తున్న కేసులు ప్రతినెల పదుల సంఖ్యలో నమోదవుతున్నాయి. ఇక ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న వారు కూడా అధికమే. అధికారులు, ప్రజాప్రతినిధులకు కోతులు, కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని అనేక సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వెంటనే గ్రామాల్లో కోతులు, కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తసుకోవాలని పలువురు కోరుతున్నారు.


ఇంటి పైకప్పుపై కోతులు

భయపడాల్సి వస్తోంది



మండల కేంద్రంలో నివాసం ఉంటున్నాను. ఐదేళ్ల నా పెద్ద కొడుకు ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క వెంటబడి కరిచింది. వెంటనే మేము వెళ్లి కుక్కను తరమగా విడిచి వెళ్లింది. దీంతో స్థానిక పీహెచ్‌సీ ఆస్పత్రికి తీసుకెళ్లగా టీకా వేశారు. పిల్లలు బయటకు వెళ్లినప్పుడు కుక్కలు వెంటబడాతాయని భయపడాల్సి వస్తోంది.

– బాబా, మోటకొండూర్

కోతులు, కుక్కల బెడద అరికట్టాలి



ఇటీవల మా వ్యవసాయ బావి వద్ద పనులు చేస్తుండగా సాయంత్ర పూట కుక్క నాపై దాడి చేసి కరిసింది. వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా ఎవరు అందుబాటులో లేరు. దీంతో భువనగిరి ఏరియా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాను కోతులు, కుక్కల బెడదను అరికట్టేందుకు చర్య తీసుకోవాలని కోరుతున్నాం

– పాలపు ప్రశాంత్‌రెడ్డి, రాయికుంటపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మోత్కూరు : మండలం పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి సత్తయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, అంతటి నర్సయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, కొంపెల్లి గోరయ్య, బొంత కష్టయ్య, ఇద్దయ్య, మహేష్, బద్దం సత్తిరెడ్డి, హబీబ్, పబ్బు మహేష్, నర్సయ్య పాల్గొన్నారు.

పాటిమట్లలో..

మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన దొండ మల్లమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.33 వేల చెక్కును శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య శుక్రవారం బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేషం, వల్లందాస్ ధర్మయ్య, ముక్కంల శివ, జినుకల మల్లేష్, దేవసరి సురేష్, ఎండీ జమాల్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

పనకబండలో..

మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన మహ్మద్ జమాల్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.14 వేల చెక్కును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య అందజేశారు. ఆయన వెంట మోత్కూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేషం, నాయకులు వల్లందాస్ ధర్మయ్య, ముక్కాముల శివసాయి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి

భూదాన్‌పోచంపల్లి : అక్రమ అరెస్టులను ఖండించాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగుడాల శివ అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ నీటిని భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలకు ఇవ్వాలని కోరుతూ ఇల్లందులో శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ, ప్రగతిశీల యువజన సంఘం నాయకులపై దాడి చేసి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పోతగల్ల నర్సింహ, లక్ష్మి నారాయణ, మున్నా, ప్రవీణ్, యాదయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

మోత్కూరు : షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీజేపీ మోత్కూరు పట్టణ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివిధ కారణాలను సాకుగా చూపుతూ రాష్ట్రంలో 25లక్షల మంది రైతులకు రుణమాఫీ వర్తించకుండా చేసిందన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గుంటి సతీష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళి

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద శుక్రవారం బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణ, రత్నపురం శ్రీశైలం,, నగేష్, ఉపాధ్యక్షుడు ఎంగిలి లక్ష్మణ్, సంతోష్,కృష్ణ, పరమేష్, సుధాకర్, రమేష్, ఉషాకిరణ్, శ్రీధర్, బట్టు క్రాంతి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి : వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి రూరల్ : మండల పరిధిలోని బండసోమారం గ్రామంలో బీజేపీ భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్, నాయకులు క్యసాని శ్రీనివాస్ యాదవ్, వడెబోయిన వెంకటేష్, మట్ట ఆంజనేయులు, నరేష్ నాయక్, మాణిక్యం రెడ్డి, రాములు, ఉపేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాంలో నాయకులు యాదగిరి, దాసోజు వెంకటాచారి, శికిలమెట్ల వెంకటేశం, గిరిబాబు, యాదగిరి, సాయిబాబా, శ్రీకాంత్, మంజునాథ్, శ్రవణ్‌కుమార్, సాయి, కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.


భువనగిరి రూరల్ : వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


సంస్థాన్‌నారాయణపురంలో..

మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం


మోటకొండూర్: అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మోటకొండూర్: ఉచిత బస్ ప్రయాణంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల శ్రీనివాస్, బాల్ధ రామకృష్ణ, తండ పాండురంగయ్య, బాల్ధ సిద్దులు, జంగెవెల్లి జహంగీర్, బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, లోడె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కించపరుస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు నాగారం రేణుక, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం

మోత్కూరు : బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి బస్వాపూర్ ప్రాజెక్టును అనుసంధాన పరచాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బునాదిగాని కాల్వ పూర్తి కోసం వచ్చే నెల మొదటి వారంలో ధర్మారం నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పొన్నబోయిన రమేష్, పైళ్ల యాదిరెడ్డి, రాములు, ప్రభాకర్, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, పైళ్ల రామ్‌రెడ్డి, కొంపెల్లి గంగయ్య, కందుకూరి నర్సింహ పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగకు సన్మానం

యాదగిరిగుట్ట: మండలానికి చెందిన పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం హైదారాబాద్‌లో మంద కృష్ణ మాదిగను కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో మంద శంకర్ మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ, జాని, హరీష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలానికి చెందిన పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను హైదరాబాద్‌లో కలిశారు. ఆయనను కలిసిన వారిలో నల్ల చంద్రస్వామి, నల్ల బాలరాజు, దుబ్బ రామకృష్ణ, మంద శంకర్, దేవేందర్ పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ


టీవీ బహూకరిస్తున్న మేకల ప్రభాకర్‌రెడ్డి

గుండాల : మండలంలోని అంబాల ప్రాథమికోన్నత పాఠశాలకు హైదరాబాద్ నగరానికి చెందిన మేకల ప్రభాకర్‌రెడ్డి తన తండ్రి మేకల ధర్మారెడ్డి జ్ఞాపకార్థం శుక్రవారం టీవీని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ప్రత్యేకాధికారి లావణ్య ఉన్నారు.

ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

భువనగిరి : శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలో ని పలు ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కన్యకాపరమేశ్వరాలయం, సంతోషిమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చుకున్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మీ వ్రత పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మున్సిపల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామి భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఉదయం దేవి సుప్రభాతం, మేలుకొలుపు, స్వామి అష్టోత్తర శతనామావళి పూజ, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షుడు అంకం వినోద్, భజనమండలి అధ్యక్షుడు బత్తుల మహేశ్, అంకం యాదగిరి, అంకం మురళి, జోగు బుచ్చిబాబు, బాలాజీ, కార్తీక్, జనార్ధన్, శ్రీనివాస్, బోడ సత్యం పాల్గొన్నారు.

శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో..

శ్రీ మార్కెండేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శంకర మహిళా భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం సహస్ర నామార్చన, కుంకుమార్చన, మంగళహారతి, మంత్ర పుష్ప కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, గుండు జయలక్ష్మి, శకుంతల, కమలమ్మ, శారద, భార్గవి, రాజ్యలక్ష్మి, వరమ్మ పాల్గొన్నారు.

తిరుమలనాథ స్వామి ఆలయంలో..

బొమ్మలరామారం : మండలంలోని తిరుమలనాథ స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మి నారసింహ చార్యులు వ్రత పూజ విశిష్టతను వివరించి ఆశీర్వచనం చేశారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : శ్రావణమాస రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి, మార్కండేయస్వామి, శ్రీఅయ్యప్పస్వామి, శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుసంధ్య, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంలత, బొబ్బిళ్ల మురళిసంధ్య, పోలోజు శ్రీనివాస్‌చారిశ్రీలత, కాంశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి, గుర్రం వెంకటేశంవిమల, గోశిక నర్సింహ, గంజి వెంకటేశం, సుంచు రాజు, గోశిక భావనాబుషిదివ్య, దేప రాజురమ్య, వనం ధనుంజయ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, దేవరపల్లి కరుణ, చింతల విజయలక్ష్మి, పద్మావతి, కుసుమ, కరుణ, దాచేపల్లి రమాదేవి, లక్ష్మమ్మ, రజిత, శైలజ పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు


చౌటుప్పల్ : మార్కండేయస్వామి దేవాలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న మహిళలు


మోత్కూరు : కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు


ఆత్మకూరు(ఎం) : వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు


రామన్నపేట: సిరిపురంలో..

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. రూపాయి నాణాలతో కూడిన చీరను పెద్దమ్మ తల్లికి అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లక్ష్మణమూర్తి , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రత పూజలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవా లయం , రామన్నపేట శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం , సిరిపురంలో మాజీఎంపీటీసీ స్వగృహంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూరు(ఎం):మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం వరక్ష్మీ వ్రత పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎ

రాజాపేట : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చిలవేదుల వెంకట రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలవ్యాప్తంగా శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు.


భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వరస్వామి దేవాలయంలో..


బొమ్మలరామారం : తిరుమలనాథ స్వామి ఆలయంలో..


రామన్నపేట: వెల్లంకి శివాలయంలో..


రాజాపేట: రామకృష్ణ సాయి మందిరంలో..


గుండాల : కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు

ప్రజలకు అండగా ఉంటా

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె జన్మదినోత్సవం సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని వైకుంఠద్వారం వద్ద, తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమాల్లో మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, కళ్లెం స్వాతి, మిట్ట వెంకటయ్య, మారెడ్డి కొండల్‌రెడ్డి, కసావు శ్రీనివాస్‌గౌడ్, తోటకూరి బీరయ్య పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

నల్లాల శంకరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

వలిగొండ : గ్రామపంచాయతీ కార్మికుడు నల్లాల శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో వాటర్ మెన్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నల్లాల శంకరయ్య మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భిక్షం, ఎల్లయ్య ఎడవెల్లి శ్రీరాములు,మల్లయ్య, రామలింగం,సాలయ్య పాల్గొన్నారు.